# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

**పత్రికా ప్రకటన.** **తేదీ.23.09.2025.**

**నిరంతర పర్యవేక్షణలో నగర పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు. మరియు ఎన్.టి.ఆర్.జిల్లా కలెక్టర్ శ్రీ జి.లక్ష్మి శా ఐ.పి.ఎస్.గారు**

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దసరా శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని అమ్మవారి ధర్శనంలో సామాన్య భక్తులకే పెద్దపీట వేయడమే లక్ష్యంగా చేసుకుని నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్., గారు, జిల్లా కలెక్టర్ శ్రీ లక్ష్మి శా ఐ.ఏ.ఎస్.గార్లు జిల్లా యంత్రాంగం అన్నీ శాఖలను సమన్వయం చేసుకుని ఆధునిక టెక్నాలజీని ఉపయోగించుకుని పటిష్ఠమైన బందోబస్త్ ఏర్పాటు చేయడం జరిగింది. నిరంతరం కమాండ్ కంట్రోల్ ద్వారా టెంపుల్ మరియు టెంపుల్ పరిసర ప్రాంతాలలో ఏర్పాటు చేసిన సి.సి.కెమెరాల ద్వారా అక్కడ భక్తుల రద్దీనీ మరియు సిబ్బంది పనితీరును గమనించి ఆయా సెక్టార్ ఇన్ చార్జ్ అదికారులకు పలు సూచనలు చేస్తూ అప్రమత్తం చేయడం జరిగింది.

ఈ నేపధ్యంలో ఈ రోజు దసరా శరన్నవరాత్రి మహోత్సవాలలో జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన ఏర్పాట్లను ఉపయోగించుకుని రెండవ రోజు అయిన ఆశ్వయుజ శుద్ధ విదియ మంగళవారం ఉదయం 04.00 గంటల నుండి 11.00 గంటల వరకు శ్రీ గాయత్రీ దేవి అలంకృత అమ్మవారిని 31,374 మంది భక్తులు ధర్శించుకున్నారు. సరాసరిగా భక్తులు ధర్శనం చేసుకోవడానికి ఒక గంటా 45 నిముషాల వ్యవది పడుతుంది.

*** * ***